

## కొన్ని చిత్రాలు!

- ప్రపంచం అంతా జనవరి 1ని నూతన సంవత్సరాదిగా భావిస్తే ఫ్రాన్సులో కొంతమంది ఇంకా మార్చి చివరలో వచ్చే రోజునే కొత్త సంవత్సరంగా భావిస్తాం అని పట్టుబట్టారట. అలాంటివాళ్లను మూర్ఖులుగా భావిస్తూ మొదలైందే ఏప్రిల్ ఫూల్స్ డే అని ఓ నమ్మకం.
- చాలాదేశాలు జూలియన్ నుంచి గ్రెగోరియన్ కేలెండర్‌కు మారే క్రమంలో కొన్ని రోజులు తగ్గిపోయాయి. ఇవి తీవ్రమైన గందరగోళానికి దారితీశాయి. ఉదాహరణకు కొన్నిచోట్ల అప్పుడే నెల పూర్తవడంతో మిగిలిన రోజులకు జీతాలు చెల్లించమంటూ ఉద్యమాలు జరిగాయి.
- ఇథియోపియా, నేపాల్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్... ఈ నాలుగు దేశాలు ఇప్పటికీ గ్రెగోరియన్ కేలెండర్‌ను అనుసరించవు. భారత్ వంటి దేశాల్లో స్థానిక, గ్రెగోరియన్ కేలెండర్లు రెండూ పాటిస్తుంటారు.

అందించే సంస్థలు ముందుకొస్తున్నాయి. బ్లూ ఆరిజిన్, స్పేస్ ఎక్స్, వర్జిన్ గెలాక్టిక్ లాంటి అంతర్జాతీయ సంస్థలే కాకుండా 'స్పేస్ ఆరా' (ముంబయి) లాంటి కంపెనీలూ వస్తున్నాయి. 2025లో ఓ అరుగురు పట్టే బెలూన్‌ని సముద్రమట్టం నుంచి 35 కి.మీ ఎత్తుకు పంపేందుకు ఈ సంస్థ సిద్ధంగా ఉంది. కొన్ని సంస్థలైతే ఏకంగా చంద్రుడి మీదకే ప్రయాణికులతో రాకెట్ నడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.

**సింథటిక్ మీడియా :** కంటెంట్ రాయనవసరం లేదు. దాన్ని చదవనవసరం లేదు. దృశ్యాల కోసం శ్రమ అక్కర్లేదు. అంతా కృత్రిమ మేధ ఆధారంగా సాగిపోయే మీడియా ఇకపై విస్తృతం కానుంది. డీప్ ఫేక్, ఏఐ ఇమేజెస్, వర్చువల్ ఇన్‌ఫ్లూయన్సర్స్ లాంటి సాంకేతికత ద్వారా జర్నలిస్టులు, యాంకర్లు, డిజైనర్లు, కెమెరామెన్ సాయం లేకుండా కొన్ని చానెల్స్ రానున్నాయి. అయితే ప్రజలు వీటిని ఎంతవరకు ఆదరిస్తారు, వీటిలో విశ్వసనీయత ఏమేరకు ఉంటుందనేది కోటి రూపాయల ప్రశ్న!

**అంతా కళ్ల ముందే:** కళ్లకు ఓ పరికరాన్ని అమరిస్తే అందులో వేరేలోకాన్ని చూసుకోవడం వర్చువల్ రియాలిటీ. మన కళ్ల ముందే లేని ప్రపంచాన్ని చూడగలగడం అగ్‌మెంటెడ్ రియాలిటీ. వీటికి కొనసాగింపుగా కావల్సిన ప్రపంచాన్ని చూస్తూ... అందులో మన జోక్యాన్ని కూడా అనుమతించేది ఎక్స్‌టెండెడ్ రియాలిటీ. రాబోయే రోజుల్లో దీనిదే రాజ్యం. Extended Reality ద్వారా షాపింగ్ చేయవచ్చు, క్రికెట్ పిచ్ పక్కన నిలబడి చూసిన అనుభూతి పొందవచ్చు, ఇష్టమైనవారి పెళ్లిళ్లకు హాజరుకావచ్చు, దూరంగా ఉన్న బంధువులను ఆలింగనం చేసుకోవచ్చు.

**ఉద్యోగపర్వం:** గత ఏడాది అంతా ఉద్యోగాల తొలగింపు గురించిన వార్తలు తీవ్రమైన అభద్రత కలిగించాయి. కానీ వచ్చే ఏడాది మళ్లీ ఉపాధిరంగం పుంజుకుంటుందనే విశ్లేషణ వినిపిస్తున్నది. Artificial Intelligence (AI) and Machine Learning వంటి రంగాల్లో 40 శాతం వరకూ ఉపాధి పెరుగుదల ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**విద్య:** కొవిడ్ రాకతో ఆన్‌లైన్ విద్యకు (Ed Tech) ఎలాగూ ప్రాముఖ్యం పెరిగింది. ఇప్పుడది మరింత బలపడనుంది. ఉద్యోగం రావడానికీ అందులో రాణించడానికీ కేవలం డిగ్రీ మాత్రమే ముఖ్యం కాదని అటు సంస్థలూ ఇటు అభ్యర్థులూ గ్రహించడంతో పెద్దపెద్ద విశ్వవిద్యాలయాలు సైతం ఎప్పటికప్పుడు సరికొత్త కోర్సులను ప్రకటిస్తున్నాయి. ఏదో ఒక నైపుణ్యాన్ని అందుకుంటూనే ఉండేందుకు వయసుతో పని లేకుండా నిరంతరం చదివే అలవాటు పెరగనుంది.

ఇదీ ఓ అంచనా. భయపడేందుకో, సంతోషించడానికో కాదు! కాలప్రవాహానికి ఎదురీదుతూ విధిరాతను, సమాజరీతిని తిట్టుకుంటూ ఉంటే ఫలితం దక్కదు. ఆ అలలనే చుక్కానిగా మార్చుకున్నప్పుడే, ఎంత క్లిష్టమైన ప్రయాణమైనా సాఫీగా మారుతుంది. 2025లో ఆ ప్రయత్నం చేసి చూద్దాం. ■

## గ్రెగోరియన్ పాటిస్తున్నాం!

ఇప్పుడు మనం అనుసరిస్తున్న కేలెండర్‌ను గ్రెగోరియన్ కేలెండర్ అంటారు. అంతకుముందు వరకూ జూలియస్ సీజర్ పేరు మీదుగా జూలియన్ కేలెండర్ పాశ్చాత్య దేశాలకు ప్రామాణికంగా ఉండేది. సూర్యుని చుట్టూ భూమి తిరిగే రోజుల సంఖ్య 365. 25 రోజులు అన్న సూత్రం ఆధారంగా జూలియన్ కేలెండర్ నడిచేది. ఆ పావు రోజును సరిచేసేందుకు ప్రతి నాలుగేళ్లకు ఓసారి లీప్ ఇయర్ పాటించేవారు. నిజానికి సూర్యుని చుట్టూ భూమి తిరిగే రోజులు 365.2425 రోజులు. పైకి చూసేందుకు ఇదేమంత పెద్ద లెక్క కాకపోవచ్చు. కానీ కొన్ని శతాబ్దాలు గడిచేకొద్దీ ఆ కొద్ది క్షణాలే రోజులై, రోజులు నెలలై రుతువులు కూడా మారిపోయే ప్రమాదం ఉంది. అందుకే పోప్ గ్రెగొరీ 1582లో ఈ కేలెండర్‌ని ప్రతిపాదించాడు. తన సూచన ప్రకారం ప్రతి నాలుగేళ్లకూ ఓ లీప్ ఇయర్ పాటించినా శతాబ్ది అంతానికి మాత్రం లీప్ ఇయర్ వర్తించదు. దీనికి ఒక్కటే మినహాయింపు ఏమిటంటే... 400తో భాగించగలిగే సంవత్సరం మాత్రం లీప్ ఇయర్‌గా పరిగణించాలి. కాస్త అయోమయంగా ఉన్నా లోకం ఇదే పాటిస్తున్నది. ఉదాహరణకు 1800, 1900 సంవత్సరాలను నాలుగుతో భాగించగలిగినప్పటికీ అవి లీప్ ఇయర్ కాదు. ఇక 2000 సంవత్సరాన్ని 400తో భాగించగలం కాబట్టి ఆ సూత్రం వర్తించదు.

